సమానత్వం కోసం పోరాడిన సంఘ సంస్కర్త పెరియార్

పెరియార్ రామస్వామి స్ఫూర్తితో పోరాడుదాం

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: పెరియార్ 50 వ వర్ధంతి కార్యక్రమాన్ని అమర్ భవన్‌లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పెరియార్ చిత్రపటానికి బుగత అశోక్ పూలమాల నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల మత రహిత సమాజం కోసం, అణగారిన వర్గాల, స్త్రీల హక్కుల కోసం , సమానత్వం కోసం అలుపెరగని పోరాటంచేసిన ద్రావిడ వీరుడు పెరియార్ రామ సామి అని కొనియాడారు. వెంకట రామసామి తమిళనాడులోని ఈరోడ్ పట్టణంలో 1879 సెప్టెంబర్ 17న పుట్టడం జరిగిందని ఇవి రామసామి చిన్నప్పటినుండి ఎందుకు? అని అడగడం అలవాటుగా మారి మతంలోని కులవ్యవస్థ దాని దానినుండి ఏర్పడే దుర్మార్గాలను, దేవుడు మూఢనమ్మకాలను ఎదిరించడం నేర్చు కున్నాడన్నారు. కాశీ కి పోయి అక్కడ అనేక ఇబ్బందులు ఎదుర్కొని దేవుడు పేరుతో జరుగుతున్న మోసాలను చూసి నాస్తికుడిగా మారాడు. ఈ రోడ్ మున్సిపల్ ఛైర్మన్ గా పని చేసి దేశంలోనే మొట్ట మొదటిగా ప్రతి ఇంటికి కుళాయిల ద్వారా నీటిని అందించాలని దళితుల ఇళ్ల నుండి నీళ్ళు వస్తే మేము ఎలా తాగాలి అని నీటి కుళాయిలపై అగ్రకులాలు వ్యతిరేకించినా వాటిని దిక్కరించి అందరికీ కుళాయిల ద్వారా నీళ్ల అందిం చారని తెలిపారు. పెరియార్ సంస్కరణల్లో భాగంగా ఎక్కువశాతం స్త్రీల హక్కుల కోసం స్వేచ్ఛకోసం కృషి చేశారు ఆడ మగ ఇద్దరూ సమామే అని శరీరంలో కొన్ని మార్పులు తప్ప సమాజంలో ఎటువంటి మార్పు లేదని స్త్రీలను ఇంటిపని కి వంట పని కే పరిమితం చేసి కట్టుబాట్లతో కట్టి వేయకూడదని స్త్రీలను చదువుకుని ఉద్యోగాలు చేయాలని కోరారు. చట్టబద్ధంగా వచ్చే ఆస్తిలో వారికి హక్కు కల్పిం చాలని కోరారు స్త్రీల అభ్యున్నతి కోసం కృషి చేసిన వారిలో మొదటి వరుసలో పెరియార్ ఉంటారు అని హిందీ భాషను పాఠ్యాంశాల్లో పెట్టి బోధించాలన్న చట్టాలను వ్యతిరేకిస్తూ అనేకమార్లు హిందీ వ్యతిరేక పోరాటాన్ని నిర్వహించే ద్రావిడ భాషల (తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం) పరిరక్షణ కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్ నాగభూషణం మాట్లాడుతూ కుల మత రహిత సమాజం కావాలని ఆశించారని, ఆయన స్ఫూర్తితో మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి నేతృత్వంలో అన్ని కులాల, మతాల వారు ఒకే చోట జీవించటం ఆ కాలనీలలో గుడి, చర్చి ,మసీదు ఎటువంటి లేకుండా సమానత్వం గా జీవించడం కోసం సమానత్వపురం కాలనీలు ఏర్పాటుచేశారన్నారు. ఇప్పుడున్న కులతత్వ, మతతత్వ రాజకీయాలను , మూఢనమ్మకాలను, అనైతిక దాడులను ఎదుర్కొనేందుకు పెరియార్ ఆలోచనలే సరైనవని, పెరియార్ ఆలోచనలను కొనసాగిద్దాం అన్నారు. కులమతాలు లేని, ఆర్థిక అసమానతలు లేని సమాజం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు గౌరి నాయుడు,పి. అప్పారావు, ఏ.జగన్నాధం, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎ. సుమన్, భాను, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ప్రత్యేక క్యాలండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - విజయ నగరం టౌన్: ప్రతీ ఏటా విశాలాంధ్ర జాతీయ తెలుగు దినపత్రిక ప్రతిష్టాత్మకంగా ప్రచురిస్తున్న మిమ్స్ ప్రత్యేక నూతన సంవత్సర కేలండర్ - 2024 ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. మహారాజా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (మిమ్స్) వైద్య కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో, శ్రీరామా ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ అల్లూరి సత్యనారాయణ రాజు (బాబీ) ఆవిష్కరించారు. కేలండర్ ను చాలా చక్కగా రూపొందించారని విశాలాంధ్ర ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ లక్ష్మీ కుమార్, మెడికల్ డైరెక్టర్ రఘురాం, ఆర్.ఎం.వో వర్మరాజు, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గణేష్, హెచ్.ఆర్. మేనేజర్ శ్రీనివాస్, విశాలాంధ్ర స్టాఫ్ రిపోర్టర్ భల్లమూడి నాగేంద్ర ప్రసాద్, టౌన్ రిపోర్టర్ మరుపల్లి ప్రతాప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వికసించిన పేదంటి కుసుమం

ఎస్ఐ గా లారీడ్రైవర్ కుమార్తె ఎంపిక

విశాలాంధ్ర-లక్కవరపుకోట: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన పోలీసు పరీక్షా ఫలితాల్లో ఓ పేదంటి విద్యా కుసుమం వికసించి జోన్-2 లో ఎస్ఐ గా ఎంపికైంది. తండ్రి లారీ డ్రైవర్ తన పాఠశాల విద్యా దశలోనే అకాలమరణం సంభవించింది. మగదిక్కు లేని కుటుంబంకు ఆమె తల్లి అంగన్వాడీ కార్యకర్తగా రేగ గ్రామంలో సేవలందిస్తూ తమ ఇద్దరి కుమార్తెలను చదివిస్తూ తమ కుటుంబ ఆశయ సాధనకు కృషిచేసిన ఘటన విజయనగరం జిల్లా లక్కవరపుకోట మండలం రేగ గ్రామంలో చోటుచేసుకొంది. రేగ గ్రామానికి చెందిన రావాడ ఎర్నాయుడు, వరలక్ష్మి దంపతలకు చెందిన గిరిజామణి ఎస్ఐ గా ఎంపిక వెనుక అనేక ఆర్ధిక ఒడుదుడుకులున్నాయి. తాను 9వ తరగతి చదువుతున్న సమయంలో తండ్రిని కోల్పోయి, తల్లి చాలీచాలని జీతంతో కుటుంబాన్ని ఆదుకునే దిక్కులేని స్థితికి చేరుకుంది. తన తల్లి ఇద్దరి పిల్లలను చదివించలేననే స్థితిలో ఉన్న సమయంలో తోటి స్నేహితులు మనోధైర్యం నింపి అండగా ఉంటూ విద్యను కొనసాగించారు.2015 లో భీమిలి ఏపి రెసిడెన్షియల్ పాఠశాలలో గరిజ 9.8 మార్కులు సాధించి ఉత్తమ ఫలితాన్ని అందుకొంది. అనంతరం ఎండాడ ఎస్ఆర్ఐ కళాశాలలో డీఆర్డీఏ స్కాలర్ షిప్తో 2017లో ఇంటర్మీడియట్ ఎంపీసీ పూర్తి చేసింది.2020 లో ఏపి రెసిడెన్షియల్ కర్నూలు డిగ్రీ కళాశాలలో బిఎస్సీ వెబ్ టెక్నాలజీ పూర్తి చేసింది. ఎన్సిసీ లో ఎ,బి,సి సాధించి ఢిల్లీ స్థాయిలో సిల్వర్ మెడల్ సాధించింది. స్పోర్ట్స్ లో రెండు నేషనల్స్ పూర్తిచేసి సత్తాచాటింది.2023లో ఆంధ్రా యూనివర్శిటీలో ఎమ్మెస్సీ మేథ్స్ పూర్తిచేసి కాకినాడ శ్యామ్ ఇనిస్టూట్లో కోచింగ్ తీసుకొని జోన్-2 ఎస్ఐ గా ఎంపికైనట్లు గిరిజామని తెలిపింది. తన చెల్లి ఇంటర్మీడియట్ చదువుతున్నట్టు తెలిపింది. తాను ఎస్ఐ గా ఎంపిక కావడం పట్ల తమ కుటుంబీకులు, గ్రామస్తులు, స్నేహితులు ఆనందం వ్యక్తం చేసారని తెలిపారు.

శ్రీ వెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీలో జరుగుతున్న అవినీతి. అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలి

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న డిమాండ్

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణం ఫూల్బాగ్‌లో ఉన్న శ్రీ వెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీ లో జరుగుతున్నటువంటి అవినీతి అక్రమాలపై సంబంధిత అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకొని. ఆ ఏజెన్సీకి ఉన్న లైసెన్స్‌ను తక్షణమే రద్దు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం చేస్తున్నటువంటి అవినీతి అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని. కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి పేదలకు ఉచిత గ్యాస్ పథకాన్ని శ్రీ వెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం తూట్లు పొడుస్తూ ఉచిత గ్యాస్ కలెక్షన్లను ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకొని గ్యాస్ యాజమాన్యం తమ జేబులు నింపుకుంటుందని ఆరోపించారు. ప్రభుత్వం నుండి వచ్చే సబ్సిడీ గ్యాస్ సిలిండర్ల ను ప్రైవేట్ హెూటళ్లకు, దాబాలకు అధిక మొత్తం లో అమ్ముకుంటున్నారని. గతంలో ఈ వెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం అక్రమంగా అమ్మిన గ్యాస్ సిలిండర్ల ఓ ప్రైవేట్ హెూటల్లో రెవెన్యూ అధికారులు సీజ్ చేశారని సందర్భంగా గుర్తు చేశారు. ఎంతోమంది పేద ప్రజలు ఉచిత గ్యాస్ పథకానికి పలు మీసేవ కేంద్రాల్లో అప్లై చేస్తే అటువంటి లబ్ధిదారుల అప్లికేషన్లను పక్కనపెట్టి. ఏదైతే శ్రీ వెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం పాత బస్టాండ్ వద్ద ఉన్న ఓ ప్రైవేట్ నెట్ సెంటర్ తో ఒప్పందం కుదుర్చుకుని ఆ నెట్ సెంటర్ వద్ద మాత్రమే అప్లై చేసుకున్న దరఖాస్తులను స్వీకరిస్తున్నారని. మిగతా మీసేవ కేంద్రాల వద్ద అప్లై చేసిన దరఖాస్తులను పక్కన పడేస్తున్నారని అన్నారు. ఉచిత గ్యాస్ కలెక్షన్లను అధిక ధరలకు ప్రైవేట్ వ్యక్తులకు విక్రయిస్తున్నారని. గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం మరియు సిబ్బంది చేతివాటం వలన గ్యాస్ వినియోగదారులు తీవ్రమైన అన్యాయం గురవుతున్నారని. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత గ్యాస్ పదకం నిర్వీర్యం చేస్తున్నారని తక్షణమే జిల్లా కలెక్టర్ గారు మరియు బొబ్బిలి రెవెన్యూ యంత్రాంగం. సివిల్ సప్లై అధికారులు తక్షణమే స్పందించి. శ్రీ వెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీ లో జరుగుతున్నటువంటి అవినీతి అక్రమాలపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి ఏజెన్సీ యొక్క లైసెన్స్ రద్దుచేసి యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గ్యాస్ ఆఫీస్ ముందు ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమం చేపడతామని ముందుగా తెలియజేస్తున్నాము అని తెలిపారు ఈ కార్యక్రమంలో అఖిల భారత యువజన సమైక్య నాయకులు ఎం తులసి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకి ఇచ్చిన హామీలు పరిష్కరించకపోతే సమ్మె తప్పదు

ఏఐటియుసి నేతల హెచ్చరిక

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: మున్సిపల్ కార్మికులు గతంలో చేసిన సమ్మె సందర్భంగా అమలు చేసినవి కొన్ని, ఇంకా చేయాల్సిన హామీలను గాలికొదిలేశారని ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు ఎస్ రంగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ లు మండిపడ్డారు. ఇచ్చిన సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించకపోతే ఈనెల 27 నుండి ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి అనుబంధం) ఇతర కార్మిక సంఘాలను కలుపుకొని సమ్మెబాట తప్పదని హెచ్చరించారు. ఆదివారం సిపిఐ కార్యాలయం అమర్ భవన్ లో సమ్మె కి సంబంధించిన గోడ పత్రికలు విడుదల చేయడం జరిగింది. అనంతరం నేతలు మీడియాలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా ఉందన్నారు. కాంటాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, అండర్ డ్రైనేజీ వర్కర్స్ మరణించిన వారికి 30 లక్షలు, ప్రమాదం జరిగిన వారికి 10 లక్షలు ఎక్స్ గ్రేషియ ఇవ్వాలని, జీవో నెంబర్ 30ని సవరించి స్కిల్ సెమిస్కిల్ వేతనాలు అమలు చేయాలని,. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26,000 పెంచి ఇచ్చి పెండింగ్ లో ఉన్న ఈఎస్ఐ పీఎఫ్ పరిష్కారం చేయాలన్నారు, సచివాలయాలకు బదిలీని ఆపాలని పండగ సెలవులు ఇవ్వాలన్నారు. విధుల్లో మరణించిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఆర్థికంగా ఆదుకోవాలని, డ్రైవర్లు, ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు కూడా మెడికల్ అలవెన్స్ ఇవ్వాలని, కరోనా సమయంలో తీసుకున్న కార్మికులను విధుల్లో కొనసాగించాలి పని పరికరాలు హెల్త్ కిడ్స్ కొబ్బరినూనె చెప్పులు షూస్ బ్లౌజులు మాస్కులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇచ్చి రిటైర్మెంట్ తర్వాత పెన్షన్స్ సౌకర్యం కల్పించాలన్నారు .సంక్షేమ పథకాలు అమలు చేయాలి ప్రభుత్వమే ఇంటి స్థలాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించాలి మున్సిపల్ కాలనీలో ఏర్పాటు చేయాలి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా హెల్త్ కార్డులు ఇవ్వాలి ఈ డిమాండ్స్ అన్ని పరిష్కారం చేసే దిశగా మున్సిపల్ కార్మిక సంఘాలతో చర్చలు జరిపి న్యాయం చేయాలని వారు కోరారు లేనిపక్షంలో ఈనెల 27వ తేదీ నుండి సమ్మెలోకి దిగుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జో. కామేష్, దలాయి శ్రీను, తుపాకుల శ్రీను, కిషోర్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ సాలూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.8/2023

Between
యిండుపూరి దేవి ... వాది
And
మండవిల్లి సోమశేఖర్ ...ప్రతివాది
To
ప్రతివాది
మండవిల్లి సోమశేఖర్, S/o వెంకటరాజు, వ్యాపారం, డోరు నెం.47-24/4, గొర్లెవీధి, సాలూరు, పార్వతీపురం మన్యం జిల్లా

పై నెంబరు దావాలో వాది మీపైన పై కోర్టులో మీరు తనపేర వ్రాసి ఇచ్చిన ప్రోనోటు బాకీ వసూలు చేసుకునే నిమిత్తం దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో ప్రతివాది అయిన మీరు కోర్టు సమనులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్తా పత్రిక ద్వారా మీకు తెలియజేయమని తే. **10-01-2024** దీన వాయిదా వేసి యున్నారు. కావున ఆ తేదీన ఉదయం **10-30** గం॥ ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావ మీ పరోక్షమున తీర్మానించబడును.

శ్రీ లావుడి ఏకదంతేశ్వరరావు
B.Com LLB
న్యాయవాది, లావుడివీధి, సాలూరు
సెల్: 9440913367

మహారాజశ్రీ సాలూరు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

I.A. 14/2023 in O.S. 8/2023

Between
యిండుపూరి దేవి వాది/ పిటీషనర్
మరియు
మండవిల్లి సోమశేఖర్ ప్రతివాది/రెస్పాండెంటు
టు :
ప్రతివాది/రెస్పాండెంటు
మండవిల్లి సోమశేఖర్
S/o. వెంకటరాజు వ్యాపారం,
డో.నెం. 47-24-14
గొర్లెవీధి, సాలూరు
పార్వతీపురం మన్యం జిల్లా.

పై నెంబరు దావా వాది మీపైన పైకోర్టులో మీరు తన పేర వ్రాసి యిచ్చిన ప్రోనోటు బాకీ వసూలు చేసుకునే నిమిత్తం దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాతోపాటు వాది/పిటీషనరు పైనెంబరు I.A 14/ 2023న ఆర్డరు 38 రూల్5 సీపీసీ ప్రకారం పిటీషనులో వివరించిన మీతాలూకా ఇంటిని ప్రథమ జప్తు చేయమని పిటీషను దాఖలు చేసి యున్నారు. సదరు I.A 14/2023లో రెస్పాండెంటు అయిన మీరు కోర్టువారి నోటీసు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని తే.10-01-2024 దిన వాయిదా వేసియున్నారు. కావున ఆ తేదీన ఉదయం 10.30 గం॥లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటీషను మీ పరోక్షమున తీర్మానించబడును.

శ్రీ లావుడి ఏకదంతేశ్వరరావు,
అడ్వకేట్, లావుడివీధి, సాలూరు
ఫోన్ : **9440913367**

ప్రతి ఇంటా సంతోషం నిండాలి

క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం: ఈ క్రిస్మస్... ప్రజలందరి జీవితాల్లో సంతోషాన్ని నింపాలని, క్రైస్తవుల ప్రతి ఇంటా ఆనందపు కాంతులు వెదజల్లాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా ప్రజలం దరికీ ఒక ప్రకటనలో క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. సాటి మానవుల పట్ల ప్రేమ, దయ, కరుణ, క్షమాగుణం చూపడం అనే ఏసు క్రీస్తు బోధనలు సర్వ మానవాళికి అనుసరణీయమని పేర్కొన్నారు. ఈ లోకానికి మార్గదర్శి అయిన యేసు ప్రభువు జన్మించిన ఈ క్రిస్మస్ పర్వదినం, అందరిలో నూతన ఉత్సాహాన్ని నింపాలని, ఆయురారోగ్యాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. శాంతి, సౌఖ్యాలు వర్ధిల్లాలని, ప్రజలంతా సోదర భావంతో మెలగాలని కలెక్టర్ కోరారు.

క్రిస్మస్ పండుగ ప్రజల జీవితాల్లో సంతోషాన్ని నింపాలి

జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-విజయనగరం: కరుణ, క్షమ, అనందంతో నిండిన ప్రేమను తోటివారికి అందించాలని ఏసు క్రీస్తు చేసిన బోధనలు మానవాళికి ఎంతగానో ప్రభావితం చేశాయని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) అన్నారు. ఏసు పుట్టిన జన్మదినానికి గుర్తుగా క్రైస్తవ సోదర సోదరీమణులందరూ జరుపుకునే ఈ క్రిస్మస్.. ఉమ్మడి విజయనగరం జిల్లా ప్రజల జీవితంలో సంతోషాన్ని నింపాలని.. క్రైస్తవ సోదరు లందరి ఇంట ఆనందపు కాంతులు వెద జల్లాలని కోరుకుంటూ.. విజయనగరం జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికారులకు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

టీడీపీ పార్టీ కార్యాలయ ప్రారంభానికి మాజీ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు గైర్హాజరు

విశాలాంధ్ర-పార్వతీపురం: పార్వతీపురంలో ఆదివారం జరిగిన టీడీపీ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, మాజీఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీదేవి, జగదీష్ అనుచరులైన సీతానగరం, పార్వతీపురం పట్టణ అధ్యక్షులు, పలువురు కౌన్సిలర్లు,నాయకులు హాజరు కాకపోవడం సర్వత్రా చర్చనీయాంశం అయ్యింది. అంతా కలిసికట్టుగా పనిచేసి రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయానికి కృషిచెయ్యాల్సిన సమయంలో వర్గపోరు బయటపడటం పార్టీకీ తీరని నష్టంగా పలువురు చర్చిం చుకోవడం గమనార్హం. రెండు గ్రూపులుగా ఉంటారా లేదంటే ఇంకాఏమైనా జరుగుతుందా అని వచ్చిన టీడీపీ నాయకులు గుసగుసలు ఆడుకోవడం కనిపించింది. గతంలో జిల్లా టీడీపి పార్టీకార్యాలయ ప్రారంభ కార్యక్ర మంలో కూడా ఇటువంటి పరిస్థితే తలెత్తిన కొద్దిరోజుల వ్యవధిలోనే సద్దుమణిగింది. ఆదివారం రెండోసారి నియోజకవర్గ టీడీపీ పార్టీ కార్యాలయ ప్రారంభంలో తలెత్తిన వర్గపోరు పై పార్టీ అధిష్టానం దృష్టి సారించాలని సమావేశానికి విచ్చేసిన పలువురు నేతలు తెలియజేయడం గమనార్హం. క్రిస్టమస్ పండుగ సంధర్భంగా ఇంచార్జి విజయ్‌చంద్ర ఏర్పాటుచేసిన ఆతిథ్యాన్ని అందరూ స్వీకరించి ఆయనకు క్రిస్టమస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

కృష్ణపల్లిలో ఎమ్మెల్యే జోగారావు పర్యటన

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : మండలంలో గల కృష్ణపల్లి గ్రామంలో పార్వతీపురం శాసనసభ్యులు అలజంగి జోగారావు పర్యటించారు ప్రజలందరినీ పలకరించి వాళ్ల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు ముందుగానే క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు గ్రామ పేద ప్రజలకు తన సొంత ఖర్చులతో సమకూర్చిన వస్త్రాలు చీరలని పంపిణీ చేసి అందరూ సంతోషంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్ జిల్లా పార్టీ జనరల్ సెక్రెటరీ వి గురురాజు. వివిధ గ్రామాల సర్పంచ్లు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అడుదాం ఆంధ్రాను సర్వంసిద్ధం

ఎంపిడిఓ ఎంఎల్ఎన్ ప్రసాద్

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని 21 గ్రామ సచివాలయం పరిధిలోని మంగళ వారం నుండి ప్రారంభం కానున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు సిద్ధంచేయాలనీ ఎంపిడిఓ ఎంఎల్ఎన్ ప్రసాద్ తెలిపారు. అదివారం మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయ సిబ్బందితో, సచివాలయంసిబ్బందితో సమీక్ష చేశారు.మండలంలోని 2828మంది పురుషులు, 555మంది మహిళలు ఈక్రీడలకు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తెలిపారు.క్రికెట్, వాలీబాల్ , బ్యాడ్ మింటన్, ఖో ఖో, కబడ్డీ ఆటలు నిర్వహించడం జరుగుతుందని, టీములు సర్వత్రా పూర్తి చేయాలని కోరారు .సీతానగరం, బూర్జ, నిడగల్లు, గాదెలవలస ఉన్నతపాఠశాలల మైదానంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండి సక్రమంగా విధులు నిర్వర్తించాలని కోరారు.ఈకార్యక్రమంలో ఈఓపిఆర్డీ కుమార్ వర్మ, డ్రిల్ మాస్టారు శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

గ్రామపెద్దలతో సమావేశమైన సెక్టోరియల్ అధికారులు

విశాలాంధ్ర, సీతానగరం: మండలంలోని పలుగ్రామాల్లో పోలింగు బూతులకు సెక్టో రియల్ అధికారులుగా నియమించబడిన మండలస్థాయిఅధికారులు, పోలీస్ సిబ్బంది కలిసి ఆయాగ్రామాల పెద్దలతో, గ్రామ రెవెన్యూఅధికారులు,పంచాయతీ కార్యదర్శులతో సమావేశాలను నిర్వహించారు.2014,2019 సార్వత్రిక ఎన్నికలతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏమైనా అవాంఛనీయ సంఘటనలు జరిగాయా, గొడవలు జరిగాయాఅని అడిగి తెలుసుకున్నారు. వివరాలను జిల్లా కలెక్టర్ కు నివేదించడం జరుగుతుందన్నారు. వెంకటపురం, బూర్జ, కృష్ణరాయపురం, పెదంకలం గ్రామాలను ఈఓపిఆర్డీ కుమార్ వర్మ, హెచ్ సి నరసింహులు సందర్శనలో పలువురు పాల్గొన్నారు.

అంగన్వాడీ వర్కర్ల డిమాండ్లు పరిష్కరించాలి : పడాల భూదేవి



విశాలాంధ్ర-సీతంపేట: పాలకొండ నియోజకవర్గం ఐటీడీఏ ముఖద్వారం అడవి తల్లి విగ్రహం ఎదురుగా ఆదివారం అంగన్వాడీ ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని తెలుగుదేశం నాయకురాలు పడాల.భూదేవి డిమాండ్ చేశారు. 2019 ఎన్నికల ముందు ఈ వైసీపీ ప్రభుత్వం జగన్మోహనరెడ్డి అంగన్వాడీ టీచర్ల జీతాలను తెలంగాణా కంటే 1000 రూపాయలు అదనంగా పెంచుతామని హామీ ఇచ్చి ఇప్పుడు మాట తప్పడం అన్యాయం, అంగన్వాడీ జీతాలు చంద్రబాబు గారు 10,500/రూపాయలు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని గుర్తుచేశారు. పేద బడుగు వర్గాల నుండి టీచర్లు గా చాలీ చాలని జీతాలతో బతుకు జీవుడా అంటూ జీవనం సాగిస్తున్నారు.జగన్ ప్రభుత్వం లో సలహాదారులు పేరుతో లక్షల రూపాయల జీతాలు వృధా చేస్తూ ,ఎన్నికలముందు పాదయాత్ర లో జగన్ సమస్యలు పరిష్కరిస్తామని,మాట తప్పను మడమ తిప్పను అని హామీ ఇచ్చి విస్మరించడం తగదని అన్నారు. అంగన్వాడీవర్కర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి, 4 యాప్ లతో చాలా ఇబ్బందులు పడుతున్నారు దీనిని సమీకృతం చేసి ఒకే యాప్ ఏర్పాటు చేయాలి. వాలంటీర్లతో,సచివాలయ సిబ్బందితో అంగన్వాడీ సెంటర్ల తాళాలు బద్దలు కొట్టించటం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమన్నారు. ఈరోజు ప్రభుత్వం గర్భిణులకు బాలింతలకు,పిల్లలకు సరైన నాణ్యమైన పోషకాహారం కూడా అందించలేని దౌర్భాగ్యస్థితి లో ఉందని ఎద్దేవా చేశారు.మళ్ళీ తెలుగుదేశం ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడు వస్తేనే మహిళా సంక్షేమం, అభివృద్ధి,మరియు రక్షణ కలుగుతాయని అన్నారు .ఇప్పటికైనా ఈ వైసీపీ ప్రభుత్వం స్పందించి అంగన్వాడీ వర్కర్ల న్యాయమైన డిమాండ్లు పరిస్కరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడి వర్కర్ల మండల అధ్యక్షురాలు పార్వతి, అంజలి తదితరులు పాల్గొన్నారు.

వీవోఎల సమస్యలు పరిష్కారం చేయాలి

మూడేళ్ల కాలపరిమితి జీవో రద్దు చేయాలి : సిటూ

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం సుందరయ్య భవనంలో ఆదివారం వివోఏల సంఘం జిల్లా నాయకులు ధర్మారావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి యమ్మల మన్మధరావు. శ్రామిక మహిళ జిల్లా నాయకులు వి. ఇందిరా, సిఐటియు కోశాధికారి గొర్లి వెంకటరమణ మాట్లాడుతూ గ్రామంలో వివోఏలు ఎన్నో సేవలు అందిస్తున్నారని వివోఏల సేవల వలన ప్రభుత్వానికి ఎంతో పేరు వస్తుందని గ్రామంలో కొత్త గ్రూప్ ఏర్పాటు చేయడం బ్యాంకు లింకేజీలు ఇప్పించడం శ్రీనిధి అప్పులు ఇప్పించడం వసూలు చేయడం రాజకీయ నాయకుల మీటింగులకు గ్రామంలో ప్రజలను కదిలించడం లాంటి అనేక సేవలు చేస్తున్నారని అయినా ప్రభుత్వం వివోఏలను గుర్తించడం లేదని అన్నారు. మూడు సంవత్సరాల కాల పరిమితి జీవ రద్దు చేయాలని, సుప్రీంకోర్టు చెప్పినట్టు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, 10 లక్షల రూపాయలతో గ్రూప్ ఇన్సూరెన్స్ కల్పించాలని, వివోఏల మేర్జ్ ఆపాలని అన్ని బకాయిలు చెల్లించాలని, మేర్జ్ వలన నష్టపోయిన వివోఏలకి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివోఏల సంఘం నాయకులు సుందర్రావు. శ్రీదేవి , రవణమ్మ. కుమారి.అన్ని మండలాల నుండి వివోఏలు పాల్గొన్నారు.

ఎంఈఓ-1 అసోసియేషన్ పార్వతీపురం మన్యం జిల్లా నూతన కమిటీ

జిల్లా అధ్యక్షులుగా పల్లి, ప్రధాన కార్యదర్శిగా నాగభూషణరావు

విశాలాంధ్ర-పార్వతీపురం: మండల విద్యాశాఖాధికారులు-1(ఎంఈఓ-1) అసోసియేషన్ పార్వతీపురం మన్యం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఆసంఘం రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం ఆదివారంనాడు ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా అధ్యక్షులుగా పాచిపెంట ఎంఈఓ 1గా పనిచేస్తున్న పల్లి జోగారావు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా గరుగుబిల్లి ఎంఈఓ 1గా పని చేస్తున్న ఎన్ నాగభూషణరావు, జిల్లా గౌరవ అధ్యక్షుడు గా పత్రి కృష్ణమూర్తి (పాలకొండ) లు ఎన్నికయ్యారు.జిల్లా ఉపాధ్యక్షులుగా ధనుకొండ గౌరునాయుడు (వీరఘట్టం) జిల్లా కోశాధికారిగా బత్తుల రాజ్ కుమార్(సాలూరు) జిల్లా కార్యదర్శులుగా సత్యనారాయణ (మక్కువ) ఆనందరావు (సీతంపేట) జిల్లా మహిళా ఉపాధ్యక్షరాలుగా వై విమల కుమారి (పార్వతీపురం)తదితరులను ఎంపిక చేసినట్లురాష్ట్ర అధ్యక్షులు సామల సింహాచలం ప్రకటించారు. నూతన కార్యవర్గం మండల విద్యాశాఖాధికారుల సమస్యలు పరిష్కారం కోసం కృషిచేస్తామని తెలిపారు.

క్రిస్టమస్ పండుగ విందుకు హాజరుకండి: ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర-పార్వతీపురం: క్రిస్టమస్ పండుగ సంధర్భంగా నియోజక వర్గంలోని క్రైస్తవ సోదరులకు ,అధికారులకు, ప్రజా ప్రతినిధులకు క్రిస్టమస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్యే జోగారావు తెలిపారు.సోమవారం ఆయన మాట్లాడుతూ తన స్వగృహంలో పండుగ సంధర్భంగా తాను ఏర్పాటు చేసిన విందును స్వీకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలోగల పార్టీ శ్రేణులు, ఆత్మీయులు, అభిమానులు, శ్రేయోభిలాషులు,పాత్రికేయులు తప్పనిసరిగా విందుకార్యక్రమానికి రావాలని కోరారు.

మండలంలో యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

విశాలాంధ్ర-మక్కువ: మండలంలో దేవర శర్లాంసమీపాన మడతోట రేవు నుండి సువర్ణముఖి నది నుండిఅక్రమంగా ఆదివారం ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక యదేచ్ఛగా అక్రమ రవాణా కొనసాగుతున్న పట్టించుకునే వారే లేరని పలువురు ఆరోపిస్తున్నారు. ఇసుక రేవు నుండి దారిలోకి నాటు బండ్ల ద్వారా తీసుకువచ్చి ట్రాక్టర్ లో లోడ్ చేసుకుని అక్రమ రవాణా పార్వతీపురం వరకు కొనసాగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు అనధికార రీచ్ ల నుండి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని పలువురు కోరుకుంటు న్నారు. ఓ ట్రాక్టర్ యజమాని ఈ వ్యవహారం అంతా చూసుకుం టున్నారని వివిధ శాఖల అధికారుల చేతులు తడుపుతూ వ్యవహారం కొనసాగిస్తున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

కొనసాగుతున్న అంగన్వాడీ సిబ్బంది సమ్మె

విశాలాంధ్ర-సీతానగరం: మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీల సిబ్బంది చేస్తున్న నిరవధిక సమ్మె 13వ రోజుకు చేరింది.ఆదివారంనాడు సమ్మె చేస్తున్న స్థలంలో సిఐటియు మండల నాయకులు గవర వెంకటరమణ మాట్లాడుతూ, అంగన్వాడీలకు సీఎం జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీని వర్తింపజేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను ఇవ్వాలని, ఫేస్ యాప్ ను రద్దు చేయాలని, అంగన్వాడీ కేంద్రాల ద్వారా లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు పంపిణీ చేయాలన్నారు.అలాగే క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని సీఎం జగన్మోహన్ రెడ్డి తాను నమ్మిన జీసస్ క్రీస్తు చూపిన శాంతి మార్గంలో అంగన్వాడీల సమస్యలు పరిష్కరించి,నిరవధిక సమ్మెను విరమింప చేసేందుకు ప్రభుత్వంకృషిచేయాలని తెలిపారు.ఈకార్యక్రమంలో సెక్టార్ నాయకులు పి. యశోద, మరిశర్ల సునీత, ఎస్,సుజాత, ఎస్,శ్రీదేవి, చింతాడ సుగుణ, చుక్క ఈశ్వరమ్మ తదితర అంగన్వాడీలు పాల్గొన్నారు.

నేటి యువతకు స్పూర్తి ప్రదాత స్వామి వివేకానంద

ఆశయ సంస్థ

విశాలాంధ్ర-చీపురుపల్లి: జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్వామి వివేకానంద 160వ జన్మదినోత్సవం పురస్కరించుకు గత 17 సంవత్సరాల నుండి యువతకు విద్యార్థులకు వివేకానంద వారి స్ఫూర్తిని నింపుతున్న మాని ఆశయ యూత్ అసోషియేషన్ అధ్యక్షుడు రెడ్డి రమణ తెలిపారు. లిఆశయ యూత్ అసోషియేషన్ అధ్వర్యంలో ఈ వచ్చే నెల 12 జరుగుతున్న జాతీయ యువజన వారోత్సవాలు. సందర్భంగా విద్యార్థులకు. ప్రతిభ పోటీలు నిర్వహించబడింది. ఆది వారం ఉదయం 9.30 నుండి ఈ పోటీలు కస్పావీధి సత్యరామా డిగ్రీ కాలేజ్ దగ్గర జరుపబడింది. చిత్రలేఖనం మరియు డిబేట్ పోటీలకు విద్యార్థులు 29 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి. న్యాయ నిర్ణయంతగా. ఆశయ సంస్థ అధ్యక్షులు ఆర్. రమణ సెక్రటరీ యం.లక్ష్మణరావు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వివేకానంద బాటలో ప్రయాణించాలని భారతీయ సంస్కృతి సంప్రదాయ లను ప్రపంచ దేశలకు తిసుకువెళ్ళిన వ్యక్తి స్వామి వివేకానంద అని యువత.వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలని, అయన గురించి ఎన్నో పుస్తకాలు వున్నాయని అన్నారు. ఈ పోటీలో గెలుపొందిన విజేతలకు జనవరి 12 బహుమతులు అందజేయబడును. ఈ కార్యక్రమం లో ఆశయసంస్థ సెక్రటరీ యం.లక్ష్మణరావు, సంస్థ సభ్యులు దిలీప్, విద్యార్థులు పాల్గొన్నారు.

పేద గిరిజనులకు దుప్పట్లు పంపిణీ..

విశాలాంధ్ర-శృంగవరపుకోట : విజయనగరం పట్టణంలోని అయ్యన్నపేట జంక్షన్లో ఉన్న మదర్ థెరిస్సా సేవా సంఘం అండ్ బ్లడ్ డోనర్స్ క్లబ్ తరపున ఎస్.కోట మండలంలోని ముషిడిపల్లి, బందవలస, దొర్లపాలెం గిరిజన గ్రామాల్లో ఉన్న 100మంది నిరుపేద గిరిజనులకు సేవా సంఘం అధ్యక్షులు & ఫౌండర్ అయిన "త్యాడ ప్రసాద్ పట్నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆర్థికంగా సహకరించిన సంస్థ సభ్యులు, ఇతర సభ్యులకి మదర్ థెరిస్సా సేవా సంఘం సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కనకం, సంస్థ సభ్యులు ఝాన్సీ, సాయి మనోజ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించిన లోకం మాధవి

విశాలాంధ్ర-భోగాపురం: ఇంటర్మీడియట్ చదువుతున్న ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు నెల్లిమర్ల జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ లోకం మాధవి స్కాలర్షిప్ లు ఆది వారం పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటర్మీడియట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందటం లేదన్నారు. దీనివలన ప్రతిభావంతులైన పేద విద్యార్థులు ప్రైవేట్ కళాశాలలో చదువుకోలేక విద్యను మధ్యలో ఆపేస్తున్నారని ఆవేదన చెందారు. దీనిలో భాగంగా ఇంటర్మీడియట్ స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి గత 20 సంవత్సరాలుగా ఉపకారవేతనాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ సంవత్సరం కూడా 6 పేద విద్యార్థులు గుర్తించి ఒక్కొక్కరికి 10000 చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తున్నామన్నారు. మిరకిల్ కళాశాలలో చదువుతున్న దివ్య అనే విద్యార్థినికి 2 లక్షకు ఫీజు మాఫీ చేసినట్టు తెలిపారు. జనసేన క్రియాశీలక సభ్యుడు కోలా శ్రీను ప్రమాదంలో ఒక కాలు పోయిన కారణంగా జనసేన తరపున 3 లక్షలు ప్రమాద బీమా మొత్తం అందజేశామని,ప్రస్తుతం మా వంతు సహాయంగా అతనికి కృతిమ కాలు అమర్చడం కోసం 15 వేలు అందించామని అన్నారు. అతను పూర్తిగా కోలుకున్నాక అతనికి ఉద్యోగమిచ్చి ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, పల్ల రాంబాబు,పల్లంట్ల జగదీశ్, బొల్లు త్రినాథ్, జోగారావు తదితరులు పాల్గొన్నారు.

అద్భుతంగా జగనన్న కాలనీల నిర్మాణం

లబ్ధిదారుల సొంతింటి కల సాకారం

అమలుకు నోచుకోని అంతర్గత సౌకర్యాలు



విశాలాంధ్ర-వేపాడ: మండలంలో జగనన్న కాలనీల నిర్మాణం అద్భుతంగా జరుగుతోంది. జగనన్న కాలనీ ఇళ్లు మంజూరు చేసిన ప్రతి చోట ఇప్పటికీ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసిన లబ్దిదారులు గృహ ప్రవేశాలు చేయగా ఇంకా చాలా మంది లబ్దిదారులు ఇళ్ల నిర్మాణాన్ని వివిధ దశల్లో తీసుకు వచ్చారు. ఆర్థికంగా వెనుకబడిన లబ్దిదారులు ఇళ్ల నిర్మాణం వేగంగా జరిపే అవకాశం లేక అంచెలంచెలుగా నిర్మించుకుంటున్నారు. ఆర్థికంగా కాస్త వెసులుబాటు ఉన్న లబ్దిదారులు ఇళ్ల నిర్మాణంను శరవేగంగా పూర్తి చేయడమే కాకుండా గృహ ప్రవేశాలు కూడా జరిపారు. అలాగే ప్రభుత్వం ఇళ్ల బిల్లుల మంజూరులో జాప్యం చేయటం వల్ల కూడా ఇళ్ల నిర్మాణం పూర్తి చేసే అవకాశం లేకుండా పోయింది. ఇదిలా ఉండగా జగనన్న కాలనీల్లో సకల సౌకర్యాలు కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం కేవలం విద్యుత్, త్రాగునీటి సౌకర్యం కల్పించి మిగిలిన సౌకర్యాలు కల్పించడంలో వెనుకడుగు వేసింది. మొత్తం మీద రెండు నెలలు లోగా జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసే అవకాశం ఉంది. ఈ లోగా ప్రభుత్వం కల్పిస్తామన్న సౌకర్యాలన్నీ పూర్తి చేస్తే ప్రభుత్వ లక్ష్యం నెరవే రినట్లు అవుతుంది. అలాగే పెండింగ్ బిల్లులు కూడా వెంటనే మంజూరు చేసి లబ్దిదా రులకు అండగా నిలిస్తే త్వరితగతిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేసే అవకాశం ఉంటుంది.

'ఆడుదాం ఆంధ్రా" వేడుకలు ప్రారంభం

- ర్యాలీని ప్రారంభించిన జేసీ, ఎమ్మెల్యే



విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: ఔత్సాహికులైన యువతీ యువకులను ప్రోత్సహించేందుకు 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమం అని జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ అన్నారు. ఆదివారం ఉదయం ఆడదాం ఆంధ్రా కార్యక్రమాన్ని వినూత్న రీతిలో విభిన్నంగా శ్రీకాకుళం జిల్లాలో ప్రచారం. పురుషుల డిగ్రీ కళాశాల మైదానం నుండి ఏడు రోడ్ల కూడలి వరకు భారీ ర్యాలీనీ జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ లు జండా ఊపి ప్రారభించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఇంత పెద్ద ఎత్తున వినూత్న రీతిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం మంచి ఆరోగ్యం శరీర దృఢత్వానికి ఎంతగానో ఉపయోగపడుతుందని, గ్రామీణ ప్రాంతాల్లోనూ, పట్టణ ప్రాంతాల్లోనూ ఈ క్రీడల ద్వారా పేద ప్రజల్లో ఉన్న క్రీడా స్ఫూర్తిని రగిలించి ఉత్తమ క్రీడాకారులను తయారుచేయడం లక్ష్యంగా కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. జిల్లాలో 1,07, 000 రిజిస్ట్రేషన్ లు జరుగాయని మరిన్ని రిజిస్ట్రేషన్లు జరిగే అవకాశం ఉందన్నారు. మొత్తం ఐదు క్రీడా పోటీలలో ఈనెల 26 నుండి 47 రోజులపాటు సచివాలయాల పరిధిలో, మండల పరిధిలో, నియోజకవర్గ పరిధిలో, జిల్లాస్థాయిలో, రాష్ట్రస్థాయిలో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ అన్నారు. ఈ క్రీడలను నిర్వహించేందుకు పంచాయతీరాజ్ శాఖ, మున్సిపాలిటీలు, విద్యాశాఖ, స్పోర్ట్స్ అథారిటీస్ నాలుగు శాఖలను కలిపి సమన్వయం పరిచినట్లు తెలిపారు. ఈనెల 26 నుండి 47 రోజులపాటు జరిగే ఈ వేడుకలను అత్యంత రమణీయంగా, కన్నుల పండుగగ జరిపి, కార్యక్రమం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలాన్నారు. నరసన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే, రాష్ట్ర ఒలంపిక్ అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్ మాట్లాడుతూ ప్రజలలో అవగాహన కల్పించేందుకు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో ప్రతిభను వేలికి తీసేందుకు, క్రీడలు ఎంతగానో దోహదం పడతాయని, రాష్ట్రస్థాయిలో ఈ పోటీలకు మంచి ప్రచారం లభిస్తుందని, ప్రతిభవంతులైన క్రీడాకారులను తయారు చేయడానికి ఇది ఒక అద్భుతమైన అవకాశం అన్నారు. జిల్లాలో పండగ వాతావరణంలో 47 రోజులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి ఆలోచన, దార్శనికత, సత్సంకల్పాన్ని క్రీడాకారులు పూర్తి చేయాలన్నారు. సహాయ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, మున్సిపల్ కమిషనర్ చల్ల ఓబులేసు, కళింగకోమటి కార్పొరేషన్ ఛైర్మెన్ అందవరపు సూరిబాబు, డిఎస్డిఒ శ్రీధర్ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. ర్యాలీ ఏడు రోడ్లు జంక్షన్కు చేరుకున్న అనంతరం ర్యాలీలో పాల్గొన్న అందరు మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఒ సిహెచ్ రంగయ్య, సెట్ శ్రీ సిఈఒ ప్రసాద రావు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె చెన్నకేశవ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర రావు, యూత్ కోఆర్డినేటర్ ఉజ్వల్, సమాజ సేవకులు మంత్రి వెంకట స్వామి, మెంటాడ స్వరూప్ వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పలుకళాశాలల విద్యార్థిని విధార్థులు, ఇండియన్ ఆర్మీ కాలింగ్ డైరెక్టర్, స్టూడెంట్స్, స్వచ్ఛంద సంస్థలు, వాకర్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. :

టీడీపీకి రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ

- టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు సీఎం కావడం ఖాయం

- అన్నిరంగాల్లో వైఎస్సార్సీపీ విఫలం

- టీడీపీ పార్టీకార్యాలయ ప్రారంభ కార్యక్రమంలో కిమిడి కళావెంకటరావు

విశాలాంధ్ర-పార్వతీపురం: ఉత్తరాంధ్రలో 2024సాధారణ ఎన్నికలో టీడీపీ ఎక్కువ సీట్లు రావడం ఖాయమని, రోజురోజుకు టీడీపీకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, టీడీపి అదినేత చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు, పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కిమిడికళా వెంకటరావు తెలిపారు.ఆదివారం పార్వతీపురం మన్యంజిల్లా కేంద్రంలోబైపాస్ రోడ్డులో పార్వతీపురం శాసనసభ నియోజకవర్గ ఇంఛార్జి బోనెల విజయ్ చంద్ర ఏర్పాటుచేసిన టీడీపీ పార్టీ కార్యాలయాన్ని కిమిడి కళావెంకటరావు,అరకు పార్లమెంటు అధ్యక్షుడు, మాజీ మంత్రి కిలారి శ్రావణ్ కుమార్, టీడీపి పొలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్సీ గుమ్మడి సంధ్యారాణి, బొబ్బిలి టీడీపీ ఇంచార్జి బేబీ నాయనలు కలిసి ప్రారంభంచేశారు. నియోజకవర్గంలోని టీడీపీ శ్రేణులు,నాయకులు, కార్యకర్తలు,అభిమానులసమక్షంలో పార్టీ కార్యాలయాన్ని నేడు ప్రారంభంచేయడం ఎంతో ఆనందంగాఉందని వారు తెలిపారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమా వేశంలో కిమిడి కళావెంకటరావు మాట్లాడుతూ ఇటీవల విజయనగరం జిల్లాలోని పోలిపల్లలో జరిగిన యువగళం ముగింపు సభకు ఎన్నడూ లేనివిధంగా ఆరులక్షల మంది హాజరై సభవిజయవంతంగా జరిగిన తీరును చూసి అధికారపార్టీ వైఎస్సార్సీపీకు చెమటలు పట్టాయన్నారు. ఎన్నికల్లో టీడీపీకు పట్టంకట్టేందుకు ప్రజలంతా ఎన్నికలుకోసం ఎదురు చూస్తున్నారన్నారు. రానున్న సాధారణ ఎన్నికలలో వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి తగుబుద్ది చెప్పడం ఖాయమని చెప్పారు. అన్నిరంగాల్లో వైఎస్సార్సీపీ విఫలమయిందని,ఉద్యోగులు న్యాయపరమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఆందోళనలు మొదలు పెట్టారన్నారు. టీడీపి అదినేత చంద్రబాబునాయుడును పికె కలవడంపై విలేకరులు ప్రస్తావించగా ఎవరు వచ్చి మంచిసలహాలు ఇస్తామన్న స్వీకరించి వాటిని పరిశీలించడం, రానున్న సాధారణ ఎన్నికలలో వాటిని అమలు చేయడానికి టీడీపీ అధినేత చంద్రబాబు సిద్ధంగా ఉన్నారని చెప్పారు.ఇదిలా ఉండగా పార్వతీపురం శాసనసభ నియోజకవర్గానికి కొత్తగా ఇంచార్జి బాధ్యతలు చేపట్టిన బోనెల విజయ్ చంద్ర చురుకైన వ్యక్తని, అందరూ సమన్వయంతోపనిచేసి కలిసికట్టుగా ఉండి ఆయనను ఎమ్మెల్యేగా రానున్న సాధారణ ఎన్నికలలో గెలిపించాలని పిలుపునిచ్చారు. టీడీపీ శ్రేణులంతా కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. అరకు పార్లమెంటు అధ్యక్షులు, మాజీ మంత్రి కిలారి శ్రావణ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ, టీడీపి పొలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి, బొబ్బిలి రాజా, టీడీపి నియోజకవర్గ ఇంచార్జి బేబీనాయనలు మాట్లడుతూ పార్వతీపురం జిల్లాకేంద్రంలో ఇంచార్జి విజయ్చంద్ర పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం శుభపరిణామాన్ని చూసిస్తుందని తెలిపారు. అంతా కలిసికట్టుగా పనిచేసిరానున్న ఎన్నికల్లో పార్వతీపురం ఎమ్మెల్యే సీటును, అరకు పార్లమెంటు సీటును గెలిపించి టీడీపీ అధినేత చంద్రబాబుకు కానుకగా ఇవ్వాలని కోరారు.

నియోజకవర్గ ఇంచార్జి విజయ్ చంద్ర మాట్లడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాలు మేరకు నియోజకవర్గకేంద్రంలో నేడు పార్టీ కార్యాలయం ఏర్పాటుచేయడం, ప్రారంభానికి పార్టీ పెద్దలు రావడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.అందరితో సమన్వయం చేసుకొని పార్టీ గెలుపుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. పెద్దఎత్తున తరలివచ్చిన టీడీపీ శ్రేణులు అందరికీ క్రిస్టమస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్టమస్ పండుగ సందర్భంగా ఆయన వచ్చిన వారందరికీ విందును ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకొండ, కురుపాం నియోజకవర్గాల ఇంచార్జిలు నిమ్మక జయకృష్ణ, తోయక జగదీశ్వరి, పార్టీనేతలు గొట్టాపు వెంకటనాయుడు, బార్నాల సీతారాం, పోల సత్యనారాయణ (పిఎస్ఎన్), మాజీ ఏఎంసి ఛైర్మన్ రెడ్డి శ్రీనివాసరావు,నారాయణరావు, బోను దేవీచంద్రమౌళి, గొరజాన చంద్రమౌళి, రౌతు వేణుగోపాలనాయుడు, సాలహరి, భానుప్రసాద్, రెడ్డి సింహాచలం నాయుడు, పెంకి వేణునాయుడు, శనపతి శేఖరపాత్రుడు, డివెంకటనాయుడు తదితరులతో పాటు నియోజకవర్గం లోని మూడు మండలాల టీడీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులతో పాటు కురుపాం, పాలకొండ నియోజకవర్గాల పరిధిలోని పలువురునాయకులు పాల్గొన్నారు.

ఉమ్మడి పార్టీల మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ఎస్ కోట జనసేన నాయకులు ఒబ్బిన

విశాలాంధ్ర-వేపాడ: ఆంధ్రప్రదేశ్ జనసేన టిడిపి పార్టీల ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న ఎన్నికల్లో టిడిపి జనసేన ఉమ్మడి పార్టీల గెలుపునకు సైనికుల్లా పనిచేయాలని జనసేన పార్టీ శృంగవరపుకోట నియోజకవర్గ నాయకులు ఒబిన సన్యాసినాయుడు పిలుపునిచ్చారు. మండల కేంద్ర మైన వేపాడలో జనసెన పార్టీ మండల అధ్యక్షుడు సుంకరి అప్పారావు అధ్వర్యంలో ఆదివారం సాయంత్రం సభ్యత్వ కిట్ల పంపిణీ అలాగే మండల కమిటీ ఏర్పాటు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జనసెన ఎస్.కోట నియోజకవర్గ సీనియర్ నాయకులు వబ్బిన సన్యాసి నాయుడు మాట్లాడుతూ రాబోయే 100 రోజులు టీడీపీ జన సేన ఉమ్మడి మానిఫెస్టో ని ప్రజలకు వివరించి వైసీపీ పార్టీని గద్దె దించి జనసేణ టీడీపీ కూటమినీ అధికారంలోకి తెచ్చేందుకు కూటమి అభ్యర్థిని గెలిపించేందుకు టీడీపీ జనసీనా కార్యకర్తలు సమన్వయముతోకష్టపడి పనిచేయాలని జనసెన కార్యకర్తలు చురుగ్గా పనిచేయాలని పిలుపునిచ్చారు. అలాగే మండల కమిటీ సభ్యులను ఏర్పాటు చేశారు. ఈ మండల కమిటీలో సుంకరి అప్పారావు(కరకవలస) జొన్న పల్లి సత్తిబాబు (సోంపురం) కోలా కన్నయ్య దొర (ఆకుల సీతంపేట) సేనాపతి వెంకటేష్ (దబ్బిరాజుపేట) పెంటపల్లి బుజ్జి (వావిలపాడు) దువ్వారి ఈశ్వరరావు (వేపాడ) కొర్రాయి గణపతి (బొద్దాం) బుదిరెడ్ల ఎర్నాయుడు (చామలాపల్లి) మై చర్ల గణేష్, కొన గోవిందు (వేపాడ) కనితి అప్పారావు (నల్లబిల్లి)కేదారి అప్పన్న, పాము రామారావు (కరకవలస) సలాది రాజు (ఆకుల సీతంపేట) ఎంపిక అయ్యారు. అనంతరం జనసెన ఆక్టివ్ మెంబెర్స్ షిప్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో కొత్తవలస మండల పార్టీ అద్యక్షులు గొరపల్లి రవి కుమార్ జామి మండల నాయకులు దేగల ఈశ్వర రావు, ఎల్.కోట మండల ఉపాధ్యక్షులు అలమండ రాంబాబు, వేపడ మండల నాయకులు జొన్నపల్లి సత్తిబాబు కోలా మధు కన్నయ్యదొర తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ర్యాలీ చేసిన అంగన్వాడీలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : సీఐటీయూ, ఎఐటియుసి రాష్ట్ర కమిటీలు ఇచ్చిన పిలుపు మేరకు అంగన్వాడీలు శృంగవరపుకోట నియోజకవర్గ కేంద్రంలో దేవి కూడలి వద్ద నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు అంగన్వాడీలు తమ యూనియన్ల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి మద్దిల రమణ మాట్లాడుతూ అంగన్వాడీలు ఇప్పుడు చేస్తున్న సమ్మెకు నెల రోజులు ముందే ప్రభుత్వానికి తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని వెల్లడించారు. సమ్మెకు అంగీకరించిన ప్రభుత్వం అంగన్వాడీల సెంటర్లను బలవంతంగా తాళాలు పగలగొట్టి సెంటర్లు తెరవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రజా సంకల్ప యాత్రలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వెయ్యి రూపాయల వేతనం పెంచుతానని చెప్పి ఇచ్చిన మాటను పక్కనపెట్టి ఈరోజు అంగన్వాడీలపై దాడికి దిగడం సరికాదని తెలిపారు. ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకోవాలని, అలాగే సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుమేరకు గ్రాడ్యుటి అమలు చేయాలన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి, చివరి వేతనంలో సగం పెన్షన్ గా ఇవ్వాలి ఐసిడిఎస్ కి బడ్జెట్ ఎక్కువ కేటాయించి అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ మెంబర్ చేలికాని ముత్యాలు సిఐటియు అనుబంధం అంగన్వాడి ప్రాజెక్టు లీడర్ డి శ్యామల, డి జయలక్ష్మి, ఏఐటీయూసీ అనుబంధ సంఘ ప్రాజెక్టు లీడర్స్ వి. మాణిక్యం, కే సుశీల తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారులకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యం

- వినియోగదారులు తమ హక్కులు గురించి తెలుసుకోవాలి

- జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: వినియోగదారులు తమ హక్కుల గురించి పూర్తిగా తెలుసుకోవాలని సంయుక్త కలెక్టర్ యం.నవీన్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలో గల బాపూజీ కళామందిర్ లో జరిగిన కన్స్యూమర్ అఫైర్స్, ఫుడ్ అండ్ సివిల్ సప్లయస్, మరియు ఫెడరేషన్ అఫ్ కన్స్యూమర్ ఆర్గనైజషన్ సంయుక్తంగా జాతీయ వినియోగదారుల దినోత్సవ కార్యక్రమానికి సంయుక్త కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ వినియోగదారులకు నష్టం జరిగితే సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వివిధ పోటీలలో పాల్గొని గెలుపొందిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కామర్స్, డిజిటల్ వర్తక శకంలో వినియోగదారుల రక్షణ అంశం పై వివరించారు. ప్రస్తుతం ఆన్లైన్‌శకం నడుస్తోందన్నారు. వినియోగదారులు నష్టపోకుండా ఉండేందుకు, మోసపూరిత వ్యాపారస్తులకు అడ్డుకట్ట వేయాలనే లక్ష్యంతో వినియోగదారుల చట్టం అమల్లోకి తీసుకురావడం జరిగిందన్నారు. అయితే ఈ చట్టం గురించి సరైన అవగాహన లేనందున కొందరు వినియోగదారులు ఇప్పటికీ నష్టపోతున్నారని, ప్రజలందరికీ ఈ చట్టం అర్థమయ్యేలా అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. కొనుగోలు చేసిన వస్తువు నిర్దేశించిన ప్రమాణాల్లో ఏమైనా లోపం ఉంటే వారికి ప్రశ్నించే హక్కు ఈ చట్టం ద్వారా ఏర్పడిందని పేర్కొన్నారు. పాఠశాల్లో వినియోగదారుల క్లబ్ లు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. వినియోగదారుల క్లబ్ లను ఏర్పాటు చేసిన మాస్టర్ ట్రైనర్ వెంకటాచలం రచించిన కరపత్రాన్ని జాయింట్ కలెక్టర్ విడుదల చేశారు. అనంతరం జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వివిధ కళాశాలలో నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రశంసా పత్రాలు, పతకాలు, నగదు బహుమతులను జేసీ అందజేశారు. తౌలుత వినియోగదారులకు అవగాహన కల్పించేందుకు డ్రగ్ కంట్రోల్,తూనికలు కొలతలు, హెచ్.పి గ్యాస్, ఇతర శాఖలు ఏర్పాటుచేసిన ప్రదర్శన స్టాళ్లను జేసి పరిశీలించారు. జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్ ఛైర్మన్ రఘుపాత్రుని చిరంజీవి మాట్లాడుతూ సాంకేతికత పెరగడంతో డిజిటల్ లావాదేవీలు, ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్లు, టెలి మార్కెటింగ్ తదితరాలు అందుబాటులోకి వచ్చాయని, వాటిపట్ల అవగహన పెంచుకోవాలన్నారు. ప్రపంచంలో సామాన్యుడి మొదలుకొని అందరూ వినియోగదారులేనని మీరందరూ తాము కొనుగోలు చేసిన వస్తు సేవల బిల్లులను పొంది వాటి వారంటీకి అనుగుణంగా తగిన హక్కులను పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సరఫరాల అధికారి డి.వెంకటరమణ, జిల్లా తునికలు కొలతల శాఖ అధికారి శంకర విశ్వేశ్వర రావు, డ్రగ్ ఇన్స్పెక్టర్ నక్కా యుగంధర్, గంజి ఆర్ ఎజ్రా, శ్రీకాకుళం జిల్లా విజిలెన్స్ మెంబర్, ఎండీయు ఆపరేటర్స్ రాష్ట్ర అధ్యక్షులు రౌతు సూర్యనారాయణ, దేవీశ్రీ ఎంటర్ ప్రైజెస్ గ్యాస్, ఇతర శాఖల అధికారులు, ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ పండగ సందర్భంగా స్పందన" రద్దు

జిల్లా ఎస్పీ ఎం.దీపిక, ఐపిఎస్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: జిల్లా పోలీసు కార్యాలయంలో డిసెంబరు 25, సోమవారంనిర్వహించాల్సినస్పందన కార్యక్రమాన్ని రద్దు చేసినట్లుగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక, ఐపిఎస్ తెలిపారు.డిసెంబరు 25న క్రిస్మస్ పండగ సందర్భంగా ప్రభుత్వ సెలవు కారణంగా స్పందన కార్యక్రమాన్ని రద్దు చేశామన్నారు. కావున, ప్రజలు ఎవ్వరూ సోమవారం స్పందన ఫిర్యాదులు చేసేందుకు జిల్లా పోలీసు కార్యాలయంకు వచ్చి ఇబ్బంది పడవొద్దని విజ్ఞప్తి చేశారు.

ఆతవ రోడ్డు బాగుపడేనా?

పిక్క వేశారు - తారు రోడ్డు మరిచారు!

చిద్రమైపోతున్నరోడ్డుతోఅవస్థలు పడుతున్న ప్రజలు

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని ఆతవ రోడ్డు నిర్మాణం పూర్తి చేయకపోవడంతో ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. సుమారుగా పదేళ్ల క్రితం ఈతారు రోడ్డు శిథిలావస్థకు చేరుకోవడంతో అప్పటి నుంచి ఇప్పటివరకు రోడ్డు పునర్నిర్మాణం జరగలేదు. నాటి టిడిపి పాలకులు గాని నేటి వైసీపీ పాలకులు మొన్నటి వరకూ పట్టించుకున్న దాఖలాలు లేవు. గ్రామ సర్పంచ్ గొంప వేమన రాము, గ్రామ పెద్దలు, ప్రజలు ఆందోళన వ్యక్తం చేయడంతో స్థానిక ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు స్పందించారు. తారు రోడ్డు నిర్మాణానికి అవసరమైన కల్వర్టుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగింది. టెండర్ వేయగా పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ ఎమ్మెల్యే ఒత్తిడితో రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. దాంతో ఆతవ గ్రామస్తులు ఇకపై కష్టాలు తీరినట్లేనని భావించారు. సంబంధిత కాంట్రాక్టర్ పిక్కతో రెండు లేయర్ల రోడ్డును నిర్మించారు. ఇక తారు రోడ్డు నిర్మించడమే తరువాయి అని అంతా ఆనందం వ్యక్తం చేశారు. పిక్కతో రోడ్డు నిర్మించిన కాంట్రాక్టర్ నేటికీ తారు రోడ్డు నిర్మించక పోవడంతో పిక్క రేగిపోయి రోడ్డంతా చిద్రమై ప్రజల అవస్థలు మళ్లీ మొదటికే వచ్చాయి. సుమారు మూడు నెలలుగా ఇదే పరిస్థితి దాపురించినప్పటికీ ఇటు ఎమ్మెల్యే గాని అటు కాంట్రాక్టర్ గాని పట్టించుకోక పోవడంతో గ్రామస్తులు ఆందోళనకు గురవుతున్నారు. రోడ్డు నిర్మాణం ఎందుకు ఆగింది, ఎవరు ఎందుకు పట్టించుకోవడం లేదన్నది అర్థం కాక తీవ్రంగా సతమతమవుతున్నారు. రోడ్డు నిర్మాణం పూర్తి చేయకపోవడంతో ఏం చేయాలో అర్థం కాక గ్రామస్తులు ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కాంట్రాక్టర్ పై ఒత్తిడి తెచ్చి రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సంస్థ అభివృద్ధికి ఉద్యోగులంతా సహకారం అందించాలి

మిమ్స్ ఛైర్మన్ అల్లూరి సత్యనారాయణ రాజు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సంస్థ అభివృద్ధికి ఉద్యోగులంతా పూర్తిస్థాయిలో సహకారం అందించాలని శ్రీరామ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఛైర్మన్ అల్లూరి సత్యనారాయణ రాజు అన్నారు. ఆదివారంమిమ్స్ ఉద్యోగుల పిక్నిక్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అనేక సవాళ్లను ఎదుర్కొని సంస్థను నడుపుతున్నామన్నారు. తమ సంస్థలో వందలాదిమంది ఉద్యోగులు పనిచేయడం ఆనందంగా ఉందన్నారు. సంస్థ అభివృద్ధికి నిరంతరం తనతో పాటు మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ బి హెచ్ వి కె ప్రవీణ్ వర్మ, మిగిలిన ట్రస్ట్ సభ్యులంతా కృషి చేస్తున్నారన్నారు. సంస్థను నెలకొల్పడంలో గతంలో కృషిచేసిన దివంగత మూర్తి రాజును ఉద్యోగులు ఎన్నడూ మరవరాదన్నారు. ఆయన అడుగుజాడల్లో ప్రస్తుతం మనమంతా నడవాలన్నారు. కేవలం సేవా దృక్పథంతో నెలకొల్పిన ఈ ట్రస్టును మరింత ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఉద్యోగిపై ఉందన్నారు. కరోనా కష్టకాల సమయంలో మనమంతా చేసిన సేవలకు ప్రభుత్వం నుండి అనేక మన్ననలు పొందామన్నారు. ఉద్యోగులకు ఎటువంటి సమస్య వచ్చినా పరిష్కరించేందుకు సంస్థ సిద్ధంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ లక్ష్మీ కుమార్, మెడికల్ డైరెక్టర్ రఘురాం, ఆర్ ఎం ఓ వర్మ రాజు ,ఏ ఓ గణేష్ ,హెచ్ ఆర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

75వ వార్డు టీడీపీ కార్యాలయంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-పెదగంట్యాడ: సోమవారం జరిగే క్రైస్తవ సోదరుల ముఖ్యమైన పండుగ అయిన క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ రోజు 75వ వార్డు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వార్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం కేక్ కట్ చేసి సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన 75వ వార్డు కార్పొరేటర్ దంపతులు ప్రులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులు అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ 75వ వార్డు అధ్యక్ష కార్యదర్శులు నమ్మి అప్పారావు, దోమ్మేటి పెరుమాళ్ , ముసిరి శ్రీనివాస రావు అండి బోయిన రాము నాయుడు ములకలపల్లి పెంటయ్య పెద్దాడ సోము నాయుడు, దోమ్మేటి అప్పారావు, ఉరుకుటి వెంకట రావు, బస అప్పల రెడ్డి మొల్లి అప్పల నాయుడు, దోమ్మేటి అప్పారావు, నామాల అర్జున్,సూరిబాబు, నామాల అప్పారావు,,ఏళ్ళంకి రమణ కణితి సన్యాసమ్మ, సరోజిని, మొల్లి అప్పారావు,మొల్లి సోము నాయుడు,మొల్లి రమణ బాబు,మొల్లి రమణ టేకేటి అప్పారావు టేకేటి పెంటయ్య,నామాల శ్రీకాంత్, రమణ, సాంబ శివ రావు, గొండేసి పెంటయ్య రెడ్డి సుదమల్ల ప్రసాద్ దోమ్మేటి నాగరాజు,దోమ్మేటి సోము నాయుడు తదితరులు పాల్గొన్నారు.

13వ రోజుకు చేరిన అంగన్వాడీలు సమ్మె

ప్రభుత్వం ఇచ్చిన నాసిరకమైన ఫోన్లు, చీరలకు పూజలు చేసి నిరసన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: అంగన్వాడీలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన నిరవధిక సమ్మె 13వ రోజుకు చేరింది. ఆదివారం కలెక్టరేట్ వద్ద రోడ్డుపైన ప్రభుత్వం ఇచ్చిన నాసిరకమైన ఫోన్లు, చీరలకు పూజలు చేసి తమ యొక్క నిరసనను తెలియజేశారు. వీటి కోసమేనా కోట్లు ఖర్చు పెట్టారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఫోన్లు పని చేయవని, చీరలు చాలా నాసిరకంగా ఉన్నాయని ఆవేదన చేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు బి.పైడ్రాజు మాట్లాడుతూ అయ్యా ధరలు పెరిగాయి , మీరిచ్చే జీతంతో కుటుంబాన్ని పోషించుకోలేకపోతున్నాం. మీరిచ్చిన హామీ ప్రకారం తెలంగాణ కంటే అదనంగా జీతం ఇవ్వాలని అడిగితే చీరలకు సెల్ఫోన్లకు పెట్టిన ఖర్చు మంత్రులు చెబుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం వేతనాలు, పెన్షన్, సమస్యను పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు. సమ్మెకు ఏపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్వి పైడిరాజు, జిల్లా అధ్యక్షుడు ఈశ్వరరావు, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు విలక్ష్మీ తదితరులు మద్దతు ప్రకటించారు.

భగవద్గీత పఠణ పోటీల్లో అభ్యుదయ విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర - బొబ్బిలి : భగవత్ గీత జయంతి సందర్భం గా పట్టణం ఫుల్ బాగ్ లో ఉన్న గీతా మందిరంలో భగవద్గీత పఠణ పోటీలను నిర్వాహకులు నిర్వహించారు.15వ అధ్యాయం పురుషోత్తమ ప్రాప్తి యోగం పోటీలలో స్థానిక అభ్యుదయ విద్యాసంస్థలు విద్యార్థులు ప్రతిభ కనబరచడంతో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసారు

సీనియర్స్ విభాగంలో బహుమతులు పొందిన వారు

మొదటి బహుమతి : స్నేహ - అభ్యుదయ స్కూల్, రెండో బహుమతి : జోత్స్న - అభ్యుదయ స్కూల్, మూడో బహుమతి : సాహితి - అభ్యుదయ స్కూల్ జూనియర్ విభాగంలో మొదటి బహుమతి ఖ్యాతి అభ్యుదయ స్కూల్,రెండవ బహుమతి తన్మయి - అభ్యుదయ స్కూల్మూడో బహుమతి - శరన్మయి - సూర్య స్కూల్ప్రత్యేక బహుమతి - పునీత్ శ్రీ చరణ్ : అభ్యుదయ స్కూల్,ఈ కార్యక్రమం నిర్వహణలో హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు అల్లు స్వామి నాయుడు ,గీతా మండపం అధ్యక్షులు పైడ్రాజు , పాపారావు , చెలికానికి శివ తదితరు పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొని పోటీలలో గెలిచిన పిల్లలకు బహుమతులు అందజేశారు.

వేపాడలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ఆర్‌సిఎం దేవాలయానికి తరలివచ్చిన క్రైస్తవులు

విశాలాంధ్ర - వేపాడ : మండల కేంద్రం వేపాడ ఆర్ సిఎం దేవాలయంలో ఆదివారం రాత్రి నుంచి క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. క్రైస్తవుల సహాయ మాత దేవాలయంలో విచారణ కర్తలు రెవ.ఫా.బి జయరాజు సారథ్యంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వ హించారు. చర్చిని విద్యుత్ దీపాలతో అలం కరించారు. చర్చిలో 24గంటల పాటు జరగనున్న ప్రార్ధనల్లో మండలం లోని వేపాడ, వల్లంపూడి, బల్లంకి, వీలుపర్తి, రాయుడుపేట, దబ్బిరాజుపేట, నీలకంఠరాజపురం, సింగరాయి, పెద గుడిపాల తదితర గ్రామాల నుంచి క్రైస్తవసోదర సోదరీ మణులు అధికసంఖ్యలో పాల్గొని ప్రార్ధనలు చేశారు. అలాగే బల్లంకి, బానాది, జాకేరు, సోంపురం, అరిగిపాలెం, వీలుపర్తి, బొద్దాం, దబ్బిరాజుపేట, వావిలపాడు, నల్లబిల్లి తదితర గ్రామాలలో గల చర్చిలో కూడా క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. వేపాడ ఆర్సీఎం చర్చిలో విచారణ సంఘం సభ్యులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.

మంచు కురిసే వేళలో ఆదుకున్నారు.. చేయూతనిచ్చారు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : మంచు ప్రభావానికి అవస్థలు పడుతున్న వృద్ధులను కాపాడు కునేందుకు లిఫ్టింగ్ హ్యాండ్స్ సేవా సంఘం చేస్తున్న కృషి ఎనలేనిదని సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ సత్తి అచ్చిరెడ్డి, కోశాధికారి ఆలుగు వెంకటరావులు పేర్కొన్నారు. ఆదివారం వేకువ జామున 3 గంటల ప్రాంతంలో మంచులో అవస్థలు పడుతున్న వృద్ధులు, వికలాంగులను, మహిళలను గుర్తించి వారికి దుప్పట్లు కప్పి మానవతా దృక్పథం చాటుకున్నారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ఇటీవలి కాలంలో మంచు ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో నిరాశ్రయులైన వృద్ధులు మృత్యువాత పడుతున్నారని అన్నారు.చలికి వణుకుతున్న వృద్ధులను గుర్తించి వారికి బాధ్యతగా దుప్పటి కప్పి వారికి స్వాంతన చేకూర్చామన్నారు.సమిష్టి కృషి సత్ఫలితాలను ఇస్తుందని స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి మరింత సేవలు అందించాలని కోరారు. లిఫ్టింగ్ హ్యాండ్స్ సేవాసంఘం అధ్యక్షులు కంది గౌరీ శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భోగరాజు సూర్య లక్ష్మి, అన్నదాన ట్రస్ట్ చైర్మన్ రెయ్యి శంకర్ రెడ్డి గారు, సహాయ కార్యదర్శి విష్ణు గాయత్రిలు, సభ్యులు కట్టా రమేష్, డిమ్స్ రాజు , మాజీ ఎయిర్ ఫోర్స్ అధికారి సిరిపురపు గౌరీ శంకర్, వేణుపూర్ణిమ, అఖిలాశంకర్, జ్ఞానాక్షిత్, కార్తికేయ, తదితరులు పాల్గొన్నారు.

ఎస్.కోటలో 144వ రోజుకు చేరుకున్న అన్న క్యాంటీన్ నిత్య అన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర - శృంగవరపుకోట : పేదల ఆకలిని తీర్చడమే లక్ష్యంతో శృంగవరపుకోట మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట, పుణ్యగిరి రోడ్డులో మాజీ మంత్రి స్వర్గీయ కోళ్ల అప్పలనాయుడు జ్ఞాపకార్థం, కోళ్ల పైడితల్లమ్మ ఆశీస్సులతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నిర్విరామంగా శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆధ్వర్యంలో 144వ రోజు అన్న క్యాంటీన్ ద్వారా ఆదివారం మధ్యాహ్నం 300 మంది పేదలకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉచితంగా భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అభ్యర్థి భీశెట్టి అరుణ, శృంగవరపుకోట పట్టణ పార్టీ అధ్యక్షులు కొనదం మల్లేశ్వరరావు, రాష్ట్ర ఐటీడీపీ కార్యదర్శి చక్కా కిరణ్ కుమార్, విశాఖ టీడీపీ పార్లమెంటరీ కార్యనిర్వహక కార్యదర్శి కాపుగంటి శ్రీనివాసు, గనివాడ బంగారు నాయుడు, భీసెట్టి మోహన్ కుమార్, ఎస్.టి.ఆర్, రొంగలి రమణ, హైటెక్ సురేష్, మునగపాక అప్పారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కలెక్టర్ కార్యాలయం ఎదుట అంగన్వాడీల నిరసన

విశాలాంధ్ర - బెలగాం : అంగన్ వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు గంటా జ్యోతి, ప్రాజక్టు లీడర్ మర్రాపు అలివేలు, సిఐటియు నాయకులు బొత్స లక్ష్మి, సెక్టార్ లీడర్ ఎం. గౌరి నాయకత్వంలో ఆదివారం ఉదయం కలెక్టర్ కార్యాలయం బయట అంగన్వాడీలు ఒంటికాలుపై నిలబడి కండ్లు మూసుకొని వినూత్న రీతిలో నిరశన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామి అమలు చేయాలని, కనీస వేతనం రూ.26,000/- ఇవ్వాలని, రిటర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, ఫేస్ యాప్ రద్దు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో అంగన్ య్ పాల్గొన్నారు.

దుప్పట్లు, చీరలు వితరణ..

విశాలాంధ్ర - శృంగవరపుకోట : మండలంలోని ధర్మవరం గ్రామంలో శ్రీబసవేశ్వర దేవాంగ సంక్షేమ సంఘం వారి కల్యాణ మండపంలో పేదలకు సుమారు రూ.25 వేల విలువైన దుప్పట్లు, చీరలను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ధర్మవరం గ్రామానికి చెందిన చిన్నరామ సుష్మిత సోషల్ సపోర్ట్ ట్రస్టు వ్యవస్థాపకులు ఆశపు మల్లేశ్వరరావు, మోహిని దంపతులు మాట్లాడుతూ మా తల్లిదండ్రులు రామస్వామి , చిన్నమ్మ మరియు మా చిన్న కుమార్తె సుస్మిత జ్ఞాపకార్థం 2001 సంవత్సరంలో ఈ ట్రస్ట్ స్థాపించామని తెలిపారు. నాటినుండి ఇప్పటివరకు విశాఖలో అనేక సేవా కార్యక్రమాలు ప్రతి సంవత్సరం డిసెంబర్ 24వ తేదీన మా కుమార్తె జయంతి సందర్భంగా నిర్వహిస్తున్నామని, అలాగే ధర్మవరం గ్రామంలో 2013 వ సంవత్సరం నుండి ప్రభుత్వపాఠశాల విద్యార్థులకు యూనిఫామ్, మహిళలకు చీరలు, పురుషులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ సంవత్సరం కూడా 25 వేల రూపాయలు విలువ గల పుస్తకాలు, దుప్పట్లు, చీరలు మా అన్న వదినలు బసవరాజు, మహాలక్ష్మి దంపతులు, సంఘ అధ్యక్ష కార్యదర్శులు మోర అప్పలరాజు, ఆశపు త్రిమూర్తి ఆర్థిక సహకారంతో నిర్వహించారు.

సెల్ ఫోన్లకు పూజలు చేసిన అంగన్వాడీలు

విశాలాంధ్ర - గజపతినగరం : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆదివారం అంగన్వాడీలు వినూత్న రీతిలో ప్రభుత్వం ఇచ్చిన సెల్ఫోన్లకు పూజలు నిర్వహించారు ప్రభుత్వం ఇచ్చిన సెల్ ఫోన్లు నాణ్యత లేవని యాప్ల రద్దు చేయాలని ఎక్కువ యాప్ లు పెట్టి మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని దానివల్ల అనారోగ్యాల పాలు చేయొద్దని సెల్ఫోన్లకు కొబ్బరికాయలు కొట్టి ప్రదక్షిణలు పూజలు నిర్వహించారు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు వి లక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సుభాషిని జ్యోతి పద్మ వాణి సన్యాసమ్మ పార్వతి అనురాధ సిఐటియు నాయకులు కాంతారావు సంఘం జిల్లా కార్యదర్శి రాకోటి రాములు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కాలనీకి కుళాయినీరు రావడం లేదు

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : మండలంలో గల యం ఆర్ నగరం గ్రామంలో ఎస్సీ కాలనీలో తాగునీరు రావడంలేదని ఎస్సీ కాలనీ ప్రజలు గ్రామ సర్పంచ్ వంగ పండు లక్ష్మీ గారికి అడగడ జరిగింది రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన కొలాయి పనులు ఎ ఎస్సీ కాలనీకి తాగునీరు రాకపోవడం బాధాకరమని సర్పంచ్ అన్నారు ఎస్సీ కాలనీలో మరమ్మత్తు పనులు పూర్తి చేసి వెంటనే కాలనీకి నీరు వచ్చేటట్టు చేస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు సర్పంచ్ వంగపండులక్ష్మీ గారి ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ వంగపండు త్రినాధ నాయుడు దగ్గరుండి మరమ్మత్తు పనులు పూర్తి చేయించారు.

ప్రజలికి ప్రభుత్వానికి వారధిగా పాత్రికేయులు పనిచేయాలి

విశాలాంధ్ర - చీపురుపల్లి : చీపురుపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈరోజు చీపురుపల్లి మండల విలేకరులందరు అధ్యక్షన వహించి తాలూకా జర్నలిస్ట్ ఫెడరేషన్ కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమనికి చీపురుపల్లి డిఎస్పీ చక్రవర్తి ముఖ్య అతిధులుగ పాలుగోన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ చక్రవర్తి మాట్లాడుతూ ఈటువంటి కార్యక్రమనికి మమ్మల్ని ఆహ్వానం చేసినందుకు చాలా సంతోషంగా వుంది అని ఆయన అన్నారు. అలాగె అటు ప్రజలికి ఇటు ప్రభుత్వంనికి వారధిగా ఒక విషయాన్ని చెరా వేసే వారు వున్నారంటే అది మీడియా సోదరులు మాత్రమే అని ఆయన స్పష్టంగా తెలియచేసారు. ఎస్ఐ సన్యాసి నాయుడు మాట్లాడుతూ..మేము మీరు భాగస్వామ్యం అయ్యి పని చెయ్యాలని అలాగే ఎప్పుడైనా మీరు మా సిబ్బంది వళ్ళ ఇబ్బంది కలిగితే మర్ణించాలని అయన మిత్రులను కోరారు. గరివిడి ఎస్ఐ దామోదరావు మాట్లాడుతూ మీ పరిధిలో జరిగిన కొన్ని విషయాలు జరుగుతున్నాయి దానివల్ల సమస్యలు వచ్చే అవకాశాలు వున్నాయి అని మీరు మాకు ముందుగా తెలియచేస్తే దానికి న్యాయం చెయ్యగలం అని ఆయన అన్నారు. అలాగే ఒకొక్క సమయంలో మేము మీ ఫోన్ లిప్ చెయ్యలేకపోవచ్చు దానిమాత్రాన మీపై నాకు చెడు ఉద్దేశం వుంది అని మీరు అనుకోవద్దు తప్పనిసరిగా రిటన్ కాల్ చేస్తున్నాను అని ఆయన అన్నారు. ఇంటిల్ జెన్స్ ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ మీ అంత అనుభవం నాకు లేకపోవచ్చు మీ కన్నా చిన్న వయసు నాది కానీ మీకో విషయం చెప్పాలి. ప్రతి ఒక్క విషయం కూడా విషయం జరిగిపోయిన తర్వాత తెలుస్తుంది దానివల్ల మాకు కొంచెం ఇబ్బందిగా ఉంటుంది. దయచేసి మీడియా మిత్రులందరూ మాకు సహకరిస్తారని ఏదైనా విషయం ఉంటే ముందుగా తెలియ చేస్తారని కోరుకుంటున్నాను. అలాగే ఒక ఇల్లు దృఢంగా ఉండాలి అంటే ఇసుక నాణ్యంగా ఉండాలి రెండోది సిమెంట్ నాణ్యంగా ఉండాలి ముఖ్యంగా మనం కట్టే ఇటుక నాణ్యంగా ఉండాలి అప్పుడే మనం కట్టే ఇల్లు దృఢంగా ఉంటుంది అలాగే మనలో కూడా భాగస్వామ్యం కలిగి ఉండాలి భాగస్వామ్యంగా నడుచుకోవాలి అని ఆయన మీడియా సోదరులకు తెలియజేశారు.. ఏపీ జర్నలిస్ట్ యూనియన్ నాయకుడు హరీష్‌రావు మాట్లాడుతూ... ఏదైనా మన న్యూస్ రాసేముందు ఆధారాలు ఉన్నాయా లేవా ఆధారాలు ఉంటేనే న్యూస్ రాయాలి. ఆలా కాకుండా ఆధారాలు లేకుండా ఏ న్యూస్ అయినా రాస్తే శిక్ష అనుభవిస్తారు ఇ విషయామె కాదు ఏ విషయంలోనైనా ఒక నాయకుడైన ఒక పోలీస్ అయినా ఒక విలేకరైన శిక్ష అనుభవించాల్సిందే. అలాగే ఈ మధ్య కాలంలో ఒక మండల విలేకర్ కాదు ఒక నియోజకవర్గం విలేకరి కాదు ఒక జిల్లా విలేఖరి కాదు ఒక స్టేట్ విలేకర్ ఒక పోస్ట్ పెట్టడం జరిగింది. అది చూసిన సిఐడి వాళ్లు అతనిపై కేసు నమోదు చేశామని ఫోన్ చేయడం జరిగింది అని తెలియపరిచారు అంతే కాకుండా వెంటనే మీ మా ఆఫీస్ కి రావాలి అని వివరించారు వెంటనే ఓ మంత్రి క్షమాపణ కోసం మూడు రోజులు వారి ఇంట్లో ఉండాల్సిన పరిస్థితి నెలకొంది అని ఆయన అన్నారు. ప్రతి ఒక్క విలేకరు కూడా భాగస్వామ్యం ఐయి పని చెయ్యాలని కోరారు. ఏపీ జర్నలిస్ట్ యూనియన్ నాయకుడు గణేష్ మాట్లాడుతూ హరీష్ రావు చాలా చక్కగా వివరించారు అని అయన అన్నారు. ఒక న్యూస్ రాయాలి అంటే ఆధారాలు ఉండాలి లేకుంటే శిక్ష అనుభవించాల్సిందే అని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాలుగు మండలలు ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు. పత్రిక సోదరులు. చీపురుపల్లి ఎస్ఐ సన్యాసి నాయుడు. గరివిడి ఎస్ఐ దామోదరావు. ఇంటిల్ జెన్స్ ఎస్ఐ రమేష్ పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా పేదలకు సంక్షేమ పథకాలను అందజేసాం

ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : అర్హతే ప్రామాణికంగా రాజకీయాలను పక్కన పెట్టి పార్టీలకతీతంగా పేదలకు సంక్షేమ పథకాలను అందజేసాం. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 99.5 శాతం నెరవేర్చిన ప్రభుత్వం మాది అని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఎమ్మెల్యే కడుబండి అధ్యక్షతన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎస్.కోట-1 సచివాలయం పరిధిలో ఆదివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడపలోకి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించటం, ఇంకా ఏమైనా సమస్యలు వుంటే తెలుసుకొని అక్కడికి అక్కడే సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటూ ముందుకు కదిలారు. నేరుగా ప్రజలను ఎమ్మెల్యే కలుసుకుని వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు. ఇంకా మెరుగైన పరిపాలన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోనే సాధ్య మౌతుందని స్పష్టం చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి వారికి ముఖ్యమంత్రి పంపిన లేఖను అందజేస్తూ నాలుగేళ్ళలో దేవుడి దయతో మీ అందరి చల్లని చూపులతో మంచి చేసామని, ఇక ముందు కూడా మంచి చేస్తామని వెల్లడించారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, స్టేట్ ఫోక్ కల్చురల్ డైరెక్టర్ వాకాడ రాంబాబు,మండల పార్టీ అధ్యక్షుడు మోపాడ కుమార్, పోతనపల్లి సర్పంచ్ కూనిరెడ్డి వెంకటరావు, ఆవాల కృష్ణ, వార్డు సభ్యులు మజ్జి శేఖర్, యలమంచిలి అప్పారావు, కొత్తూరు ఉల్లి శంకర్, తలారి అనంత్, మోపాడ కోటి, సీతంపేట అప్పలసత్యం, చింతల నారాయణ మూర్తి, సరిపల్లి గణేష్, మాడెం వెంకటేష్, కోడూరు శ్రీను, సీహెచ్. సింహాచలం, సోషల్ మీడియా కో కన్వీనర్ మామిడి బుజ్జి, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

వైసిపి మండల యువజన అధ్యక్షునిగా సురేష్

విశాలాంధ్ర - గజపతి నగరం : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గజపతినగరం మండల యువజన విభాగం అధ్యక్షునిగా కాలం రాజుపేట గ్రామానికి చెందిన గేదెల సురేష్ ను శనివారం పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియ మించారు. తనను అధ్యక్షునిగా నియ మించి నందుకు సురేష్ జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు ఈ మేరకు పలువురు అభినందించారు.

సందడిగా జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : విజయనగరం పట్టణం సమీపంలో గల కేవీఆర్ ఎస్టేట్స్ లో జర్నలిస్టుల జెఎసి ఆత్మీయ సమ్మేళనం సందడిగా జరిగింది. పట్టణానికి చెందిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్టులు ఈ కార్యక్రమంలో పాల్గొని సందడి చేశారు. నిత్యం వార్తల సేకరణ బిజీతో ఉండే జర్నలిస్టులు ఈ ఆత్మీయ కలియకతో రోజంతా ఆనందంగా గడిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వైస్సార్ సీపీ యువజన నేత అవనాపు విజయ్, వాజి కేబుల్ ఎండీ శ్రీనివాసరావు హాజరై, కాసేపు జర్నలిస్టులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....సమాజాన్ని చైతన్య పరచడంలో జర్నలిస్టుల కృషి ఎనలేనిదని కొనియాడారు. దైనందిన జీవితంలో బిజీగా ఉండే జర్నలిస్టులుఇలాంటి ఆత్మీయ కలియక వలనమానసిక ఉల్లాసానికి దోహద పడుతుందని అన్నారు. కార్యక్రమంలో జర్నలిస్టుల జేఏసీ నాయకులు ఎం.ఎం.ఎల్.నాయుడు, జి. కోటేశ్వరరావు, అవనాపు సత్యనారాయణ, రమేష్ నాయుడు, బిజీఆర్ పాత్రో, శేఖర్, కళింగసీమ రవి, వెంకట జగన్నాధం, జయరాజ్, సూరిబాబు, భానుప్రసాద్, చలం, జె. శ్రీనివాసరావు, అనిల్, కరీమ్ పాల్గొన్నారు.

సీపీఎస్ ఉపాధ్యాయుల వనమహోత్సవం

విశాలాంధ్ర - తెర్లాం : తెర్లాం మండల సీపీఎస్ ఉపాధ్యా యుల పిక్ నిక్ కార్యక్రమం పినపెంకి లో జరిగింది. యూటీఎఫ్ జనరల్ సెక్రెటరీ గేదెల శంకరరావు ఏపీసీపీ ఎస్ఈఏ అధ్యక్షులు బూరి తవిటి నాయుడు, జనరల్ సెక్రెటరీ బత్తిన సురేష్, ఆర్థిక కార్యదర్శి చింత సత్య న్నారాయణ జిల్లా కార్యవర్గ సభ్యులు గర్భాపు రాజశేఖర్, పత్తి కాయల సత్యన్నారాయణ మండల సీపీఎస్ ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.

మంగళవారం నుండి ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు

ప్రతిభ కొలమానంగా'ఆడుదాం ఆంధ్రా 'క్రీడా పోటీలు నిర్వహణ

విశాలాంధ్ర - పార్వతీపురం : క్రీడాకారుల్లో ఇమిడివున్న ప్రతిభను కొలమానంగా గుర్తించి వెలికి తీసేందుకే ఆడుదాం ఆంధ్రా పోటీలు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ అర్.గోవిందరావు అన్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి అర్ సి ఎం స్కూల్ వరకు నిర్వహించిన ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల అవగాహనా చైతన్య ర్యాలీని జాయింట్ కలెక్టర్ జండా ఊపి ప్రారంభించారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడలలో లాంఛనంగా పాల్గొని క్రీడాకారులలో ఉత్తేజాన్ని నింపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 26నుండి ఫిబ్రవరి 10 వరకు 47 రోజులపాటు ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు జిల్లాలో గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు జరగనున్నట్లు తెలిపారు. గ్రామ సచివాలయం, మండల, నియోజక వర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో క్రికెట్, వాలీ బాల్, కబడ్డీ, టెన్ని క్యాయిట్, ఖోఖో, వంటి ఐదు విభాగాలలో క్రీడా పోటీలను సందడిగా నిర్వహించాలన్నారు. దేశంలో ఎక్కడా లేనటువంటి విధంగా క్రీడాకారుల నైపుణ్యాన్ని గుర్తించి, ప్రోత్సహించాలన్న సదుద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం వినూత్నంగా క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడలు మానసిక దృఢత్వానికి, ఉల్లాసానికి దోహదపడతాయని తెలిపారు. క్రీడాకారులు గెలుపు, ఓటమిలను స్ఫూర్తిగా తీసుకొని స్నేహభావంతో మెలగాలన్నారు. ప్రతిభ చాటేందుకు క్రీడాకారులకు మంచి వేదిక ఆడుదాం ఆంధ్ర పోటీలని స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో అర్జున అవార్డు గ్రహీత ఎస్ జయరాం, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎస్.వెంకటేశ్వర రావు, జిల్లావైద్య శాఖ ప్రోగ్రాం అధికారి డాక్టరు జగన్మోహన్ రావు, మున్సిపల్ కమిషనర్ జె రామఅప్పలనాయుడు, ఎం ఈ ఓ ప్రసాద్రావు, వివిధ పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు వరప్రసాద్, సీ హెచ్.రత్నాకర్,శ్రీనివాసరావు, శ్రీధర్, క్రీడాశిక్షకులు గణేష్, రవి, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో బీజేపీ జెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : పార్వతీపురం మన్యం జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మండలంలో గల బాలగుడబ గ్రామంలో బిజెపి జెండాను ఆవిష్కరించిన బిజెపి పార్టీ కన్వీనర్ సొండి సంజీవరావు రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన బిజెపి జెండా ఆవిష్కరణ జరుగుతుందని కన్వీనర్ సంజీవరావు అన్నారు వారితో పాటు పార్టీ ప్రెసిడెంట్ శంకర్రావు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

శ్రీ కనకదుర్గమ్మ, అన్నవరం సత్యనారాయణ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ రఘురాజు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీకనక దుర్గమ్మ అమ్మవారిని, అన్నవరంలోని శ్రీసత్యనారాయణ స్వామిని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, సుధారాజు దంపతులు ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం ఆలయ వేద పండితులు ఎమ్మెల్సీ కుటుంబ సభ్యులకు వేద ఆశీర్వచనం అందజేసారు.